**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – వ్యవసాయ శాఖ**

**కలెక్టరు మరియు జిల్లా మేజిస్ట్రేట్ / ఛైర్మన్, సెలక్షన్ కమిటి, గుంటూరు జిల్లా**

**ఒప్పంద పద్ధతిపై బహుళార్ధక ప్రయోజన విస్తరణ అధికారుల నియామకం కొరకు ఉద్యోగ పత్రికా ప్రకటన**

***సంఖ్య సిబ్బంది.3/9374/2014, తేది. -12-2014.***

కమీషనరు మరియు వ్యవసాయ సంచాలకులు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు వారి మెమో సంఖ్య.ఎ5(1)10/2014, తేది.18-12-2014 మరియు ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఒ.ఆర్.టి.నెం.693, ఎ అండ్ సి (అగ్రిల్.2) డిపార్ట్మెంటు, తేది.16-12-2014 ఆదేశముల మేరకు గుంటూరు జిల్లా వ్యవసాయ శాఖయందు ప్రస్తుతము కేటాయించిన 190 బహుళార్ధక ప్రయోజన విస్తరణ అధికారి పోస్టులను ఒప్పంద ప్రాతిపదికపై రిజర్వేషన్ పద్ధతి ప్రకారం నియామకము జరుపుటకై ప్రభుత్వము వారు అనుమతి ఇచ్చియున్నారు. నెలసరి గౌరవవేతనం రు.8000/- మాత్రమే. 190 పోస్టులకు ఒప్పంద ప్రాతిపదికన నియమించుటకు ప్రకటన జారీ చేయడమైనది.

**ఈ నియామకపు నియమ నిబంధనలు:**

1. **వయస్సు:** 1-7-2014 నాటికి 18 సంవత్సరముల వయస్సు పూర్తి అయ్యి మరియు గరిష్ఠ వయోపరిమితి 40 సంవత్సములు మించి యుండరాదు. యస్.సి., యస్.టి. అభ్యర్ధులకు 5 సంవత్సరముల వయో పరిమితి సడలింపు కలదు.
2. **విద్యార్హత :** 16-12-2014 నాటికి ఈ క్రింద తెలుపబడిన విద్యార్హతలు కలిగి ఉండాలి.
    1) బి.యస్.సి.(అగ్రి) లేదా బి.యస్.సి (హార్టికల్చర్) లేదా బి.యస్.సి. డ్రైలాండ్ అగ్రికల్చర్.
    2) అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లేదా డిప్లమో ఇన్ సీడ్ టెక్నాలజీ లేదా ప్లాంట్ ప్రొటెక్షన్ లేదా ఆర్గానిక్ ఫార్మింగ్ (ఎ.యన్.జి.ఆర్.ఎ.యు చేత గుర్తించబడి ఉండాలి)
    3) సైన్స్ గ్రాడ్యుయేట్ అయి ఉండాలి (అందులో బాటనీలో స్పెషలైజేషన్ కలిగి ఉండాలి) (బి.జడ్.సి.)
3. **ఎంపిక విధానం :** విద్యార్హతలు సాధించిన మార్కులలో 80శాతం గరిష్టం మరియు మౌఖిక ఇంటర్వ్యూ గరిష్ఠ పరిమితి 20 శాతం.
4. **స్టడీ సర్టిఫికెటు:** పై కాంట్రాక్టు ఉద్యోగమునకు లోకల్ అభ్యర్ధులుగా గుర్తించుటకు గుంటూరు జిల్లాలో 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదివి ఉండవలెను
5. ఆంధ్ర ప్రదేశ్లోని మిగిలిన జిల్లా అభ్యర్ధులకు 20 శాతము పోస్టులను ( నాన్ లోకల్ కేటగిరి క్రింద ) కేటాయించడమైనది.
6. రిజర్వుడ్ కులమునకు చెందినవారు కుల ధృవీకరణ పత్రమును సంబంధిత తహశీల్దారు గారిచే జారీచేయబడిన పత్రమును తప్పక జతపరచవలయును

పై కాంట్రాక్టు ఉద్యోగమునకు అర్హత గల అభ్యర్ధులు తమ దరఖాస్తులను ఈ క్రింద తెల్పిన ప్రొఫార్మాలో సంబంధిత సర్టిఫికేట్లతో తేది.16-01-2015 సాయంత్రము 5.00 గంటలలోపు వ్యవసాయ సంయుక్త సంచాలకులు, కలెక్టరేట్ కాంపౌండ్, గుంటూరు, గుంటూరు జిల్లా వారి చిరునామాకు స్వయంగా కాని, పోస్టు ద్వారా గాని పంపవచ్చును. నిర్ణీత సమయము తరువాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవు. తపాల శాఖ వారి జాప్యమునకు ఈ కార్యాలయము బాధ్యత వహించదు.

***గమనిక:* *పై ప్రకటనలో ఏదైనా మార్పులు చేయుటకు లేదా రద్దు చేయుటకు జిల్లా కలెక్టరు, మరియు ఛైర్మన్, సెలక్షన్ కమిటీ వారికి పూర్తి హక్కులు కలవు.***

*సం/- కాంతిలాల్ దండే,*

జిల్లా కలెక్టరు మరియు ఛైర్మన్,

సెలక్షన్ కమిటి, గుంటూరు.

// అనుమతితో //

5.1.15

వ్యవసాయ సంయుక్త సంచాలకులు

మరియు మెంబరు సెక్రెటరీ, గుంటూరు.